ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 06.09.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్-అమెరికా దేశాల సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరు దేశాల ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం భావాలపై తాను పూర్తిగా ఏకీభవిస్తున్నాని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
2. దేశంలో యువతకు సాధికారత కల్పించేందుకు, అంకుర పరిశ్రమల స్థాపనకు, కొత్త ఆవిష్కరణనలకు ఉపయోగపడే క్యాంపస్ ట్యాంక్ ను కేంద్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ న్యూఢిల్లీలో ఈ రోజు ప్రారంభించారు.
3. మధ్యతరగతి కుటుంబాలకు ఇటీవల ప్రకటించిన నూతన తరం జీఎస్టీ సంస్కరణల ద్వారా ప్రధానమంత్రి విలువైన బహుమతిని అందించారని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు.
4. బ్రెజిల్ లో జరుగుతున్న 17వ ఉషు ఛాంపియన్ షిప్ పోటీలలో భారత్ అద్భుతమైన ప్రతిభ కనబరిచింది.

----------------------

## PM MODI – US PREZ

భారత్-అమెరికా సంబంధాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ఇరు దేశాల ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యం భావాలపై తాను పూర్తిగా ఏకీభవిస్తున్నాని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అమెరికా అధ్యక్షుడు ఇటీవల చేసిన ప్రకటనలకు స్పందిస్తూ.. భారత్, అమెరికా ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని, ప్రధాన మంత్రి సామాజిక మాధ్యమ పోస్ట్ లో పేర్కొన్నారు. నిన్న రాత్రి వాషింగ్టన్‌లో ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ.. భారత్, అమెరికా ప్రత్యేక సంబంధాన్ని కలిగి ఉన్నాయని, రెండు దేశాల మధ్య సంబంధాల

గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జైశంకర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత్,అమెరికాతో భాగస్వామ్యానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చారని, మోదీ, ట్రంప్‌తో మంచి స్నేహ సంబంధాలు కలిగి ఉన్నారని అన్నారు. భారత్ ఎల్లప్పుడు అమెరికాతో భాగస్వామ్యం కలిగి ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.

**SB JAISHANKAR**

**NSD**

**------------------**

**JITENDRA SINGH - CAMPUS TANK**

దేశంలో యువతకు సాధికారత కల్పించేందుకు కేంద్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్ న్యూఢిల్లీలో ఈ రోజు క్యాంపస్ ట్యాంక్ ను ప్రారంభించారు. ఈ చర్య వల్ల దేశంలోని భవిష్యత్ వ్యవస్థాపకులకు తమ సొంత అంకుర పరిశ్రమలను స్థాపించి కొత్త ఆవిష్కరణలు చేయడానికి అవకాశం లభిస్తుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... దేశ వ్యాప్తంగా 5 మిలియన్ డాలర్లతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం యువ ఆవిష్కర్తలకు తమ స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించి నిధులను పొందడానికి వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేశాన్ని గ్లోబల్ స్టార్టప్ హబ్ గా మార్చడంలో యువత పాత్రను గురించి ప్రస్తావిస్తూ వికసిత్ భారత్ సాధనలో వారి పాత్రను కొనియాడారు.

**SB JITHENDRA SINGH**

**NSD**

**------------------**

**Ashwini Vaishnaw**

మధ్యతరగతి కుటుంబాలకు నూతన తరం జీఎస్టీ సంస్కరణల ద్వారా ప్రధానమంత్రి విలువైన బహుమతిని అందించారని సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దీని వల్ల స్థూల దేశీయోత్పత్తికి 20 లక్షల కోట్ల రూపాయలు సమకూరుతుందని, దీని ద్వారా దేశ ఆర్థిక పరిస్థితి మరింత మెరుగవుతుందని న్యూఢిల్లీలో విలేకరుల సమావేశంలో మంత్రి తెలిపారు.

2014కి ముందు మధ్య తరగతి కుటుంబాలపై అధిక పన్నుల భారం ఉండేదని ప్రస్తుతం జీఎస్టీ సంస్కరణల ద్వారా ఈ పన్నుల వ్యవస్థ సరళీకృతం చేయబడిందని మంత్రి తెలిపారు.

**SB ASHWINI VAISHNAV**

**NSD**

**-----------------**

**NIRMALA**

కాగా వస్తు సేవల పన్ను పునర్వ్యవస్థీకరణలో తోడ్పడినందుకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. పిటిఎల్ వార్త సంస్థతో ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... రాష్ట్రాలు పన్ను రెట్లను సవరించాలన్న ప్రతిపాదనకు తమ స్పందన తెలియజేశారని, అయితే ఇది సామాన్య మానవుల శ్రేయస్సు కోసం అని అంగీకరించడంతో జీఎస్టీ మండలి సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకోగలిగామని అన్నారు.

**DESK**

**----------------------**

**IEPFA-COMMITTEE**

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ అండ్ ప్రొటెక్షన్ ఫండ్ అథారిటీ తక్కువ విలువ గల క్లెయిమ్ కేసులను సులభతరం చేయడానికి, ప్రస్తుత విధానాలను సమీక్షించి సంస్కరణలను సిఫారసు చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ చర్య వల్ల క్లెయిమ్ ల పరిష్కార సమయం గణనీయంగా తగ్గుతుందని పారదర్శకత పెరుగుతుందని పెట్టుబడిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందుతాయని భావిస్తున్నారు. ఈ సూచనలు ఆమోదించబడిన తర్వాత 5 లక్షల రూపాయల వరకు భౌతిక సెక్యూరిటీని 15 లక్షల రూపాయల వరకు డీమ్యాట్ సెక్యూరిటీలు 10 వేల రూపాయల డివిడెంట్ క్లెయిమ్ లకు ఇవి వర్తిస్తాయి.

**NSD**

-----------------

**PM**

జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ సహా ఉత్తర భారతదేశంలోని అనేక ప్రాంతాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల కొండచరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు సంభవించిన కారణంగా పరిస్థితిని సమీక్షించడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వరద ప్రభావిత రాష్ట్రాలను సందర్శించనున్నారు.

**NSD**

-----------------

**VICE - PREZ**

పార్లమెంట్ సభ్యులు పార్టీలకతీతంగా ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడాలని దేశ ఉప రాష్ట్రపతిగా జస్టిస్ బి సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని తెలంగాణకు చెందిన పలువురు మేధావులు పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ కోదండరాం పాత్రికేయులు రామచంద్రమూర్తి మల్లేపల్లి లక్ష్మయ్య తో సహా వంద మందికి పైగా మేధావులు సమిష్టి విజ్ఞప్తి చేస్తూ గత దశాబ్ద కాలంలో దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలపై ఒత్తిడి పెరిగిందని పార్లమెంటు సభ్యులు మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని సమర్ధించాలని పిలుపునిచ్చారు.

**DESK**

---------------------

**SPORTS-INDIA-WUSHU**

బ్రెజిల్ లో జరుగుతున్న 17వ ఉషు ఛాంపియన్ షిప్ పోటీలలో భారత్ అద్భుతమైన ప్రతిభ కనబరిచింది. ఈ పోటిలలో ముగ్గురు మహిళా క్రీడాకారులు ఫైనల్స్ కు చేరుకోగా, ఇద్దరు పురుషులు నాకౌట్ దశకు చేరుకున్నారు. మహిళల 52 కేజీల విభాగంలో భారత్ కు చెందిన అపర్ణ ఇండోనేషియాకు చెందిన తెరిసా డియా ఫ్లోరెన్సియా పై విజయం సాధించి ఫైనల్స్ లో వియాత్నంకు చెందిన క్రీడాకారిణితో తలపడనున్నారు. 60 కేజీల సెమీ ఫైనల్స్ విభాగంలో

కరీనా కౌషిక్, బ్రెజిల్ కు చెందిన నథాలియా బ్రెక్వసి సిల్వాపై విజయం సాధించి ఛాంపియన్ షిప్ టైటిల్ కోసం చైనాకు చెందిన జియోవివుతో తలపడతారు. పురుషుల 56 కేజీల సెమీ ఫైనల్స్ లో సాగర్ దహియా, ఫిలిప్పిన్స్ కు చెందిన కార్లోస్ టేలాన్ జూనియర్ తో పోటి పడుతుండగా విక్రాంత్ బలియాన్ క్వార్టర్ ఫైనల్స్ లో చైనాకు చెందిన జన్షన్ జిన్ పై గెలిచి ముందుకు సాగడానికి ప్రయత్నిస్తున్నారు.

**NSD**

-----------------

**BIHAR ASIA CUP HOCKEY**

బీహార్‌లోని రాజ్‌గిర్‌లో జరుగుతున్న ఆసియా కప్ హాకీ ఛాంపియన్‌షిప్ ఈరోజు సూపర్ ఫోర్ మ్యాచ్‌ల చివరి దశకు చేరుకుంది. సూపర్ 4 దశ మొదటి మ్యాచ్ ప్రస్తుతం కొరియా, మలేషియా మధ్య జరుగుతోంది. రెండవ క్వార్టర్ నాటికి, మలేషియా కొరియా కంటే 2-1 తేడాతో ఆధిక్యంలో ఉంది. ఇదిలా ఉండగా భారత జట్టు రెండవ సూపర్ ఫోర్ మ్యాచ్‌లో చైనాతో తలపడనుంది. భారత్, చైనాతో కాసేపట్లో మొదలవుతుంది.

**NSD**

-----------------

**IMD WEATHER**

గుజరాత్, రాజస్తాన్ లలో రేపటి వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు, గుజరాత్ లోని కొన్ని ప్రాంతాలలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. పశ్చిమ మధ్యప్రదేశ్, గుజరాత్, తూర్పు రాజస్తాన్, హిమాచల్ ప్రదేశ్, కొంకణ్, గోవా లలోని కొన్ని ప్రాంతాలలో గడిచిన 24 గంటల్లో అతి భారీ వర్షపాతం నమోదైందని ఆ శాఖ తెలిపింది. ఈశాన్య ప్రాంతంలో రాబోయే ఏడు రోజులు అనేక చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది.

**NSD**

-----------------

**IMMERSION**

హైదరాబాదులో గణేష్ నిమజ్జనోత్సవం ప్రశాంతంగా కొనసాగుతోంది. తెలంగాణ పోలీస్ డైరెక్టర్ జనరల్ జితేందర్ విలేకరలుతో మాట్లాడుతూ.. ఇంతవరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, హైదరాబాదులో ఉన్న మూడు కమిషనరేట్ల పరిధిలో నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు ప్రత్యేక దళాలను నియమించామని చెప్పారు. ఖైరతాబాద్ గణేష్ విగ్రహం నిమజ్జనం శాంతియుతంగా ముగిసింది. బాలాపూర్ గణపతి శోభాయాత్ర ఈ సాయంత్రానికి ముగుస్తుంది. రేపటి వరకు నిమజ్జనోత్సవం కొనసాగుతుందని తెలియజేసిన డిజిపి ప్రజలు పోలీసులతో సహకరించాలని పిలుపునిచ్చారు. ఇదిలా ఉండగా హుస్సేన్ సాగర్లో గణేష్ విగ్రహాల నిమజ్జనం ప్రక్రియను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్యాంక్ బండి చేరుకున్న ముఖ్యమంత్రి ఆ చుట్టుపక్కల ప్రాంతంలో తిరగి పరిస్థితిని సమీక్షించారు.

**DESK**

------------------

**GAURAV** **EP I**
**06.09.2025**

**JITENDRA SINGH - CAMPUS TANK**

Science and Technology Minister, Dr Jitendra Singh today inaugurated the Campus Tank in New Delhi for empowering youth of the country. The flagship startup launchpad will provide country's next generation founders with an early-career professional opportunity to build the next big thing by setting up their own startup. Speaking on the occasion, the Minister highlighted that the pan India initiative with a funding pool of six million dollars will serve as the platform for young innovators to pitch their startup ideas and secure funds. Dr Singh said that the launchpad of the largest startup campaign in the country will aspire young founders for the entrepreneurship roles. He emphasised the role of youth in transforming the nation into a global startup hub and also underlined their contribution in achieving Viksit Bharat.

**<><>ROHAN/BHANU/1702 HRS**

**GAURAV** **EP I**
**06-09.2025**
**IMD WEATHER**

India Meteorological Department has forecast heavy to very heavy rainfall over Gujarat and Rajasthan till tomorrow with possibility of extremely heavy falls at isolated places over Gujarat. Extremely heavy falls are also likely over West Rajasthan tomorrow. Met department said, very heavy rainfall has been recorded at isolated places in the past 24 hours over West Madhya Pradesh, Gujarat, East Rajasthan, Himachal Pradesh and Konkan and Goa. The weatherman has forecast isolated heavy rainfall likely over Assam and Meghalaya on the 8th, 11th and 12th of this month. Light to moderate rainfall at many places accompanied with thunderstorm and lightning is likely in the Northeast region during next seven days. Isolated heavy rainfall is likely over East Madhya Pradesh on 10th and 11th, Odisha on 9th and 10th, Sub-Himalayan West Bengal and Sikkim during next seven days, and Bihar during 8th to 10th of this month.

**<><>Suparna/1640 hrs**

**GAURAV** **EP-I**
**06.09.2025**
**IEPFA-COMMITTEE**

Investor Education and Protection Fund Authority under the Ministry of Corporate Affairs today formed a committee to review existing procedures and recommend reforms for simplifying documentation in low value claim cases. This move is expected to significantly reduce timelines, improve transparency, and provide hassle-free services to investors. The suggestions once adopted, would be applicable to claims valued up to physical securities of 5 lakh rupees, demat securities of 15 lakh rupees, and dividends up to ten thousand rupees.

**<><>RISHU/SAUMYA/1627HRS**

**GAURAV** **EP-II**
**06.09.2025**

**SPORTS-INDIA-WUSHU**

India delivered an impressive performance at the 17th World Wushu Championship in Brazil, with a formidable group of athletes making significant strides. Three women progressed to the finals, while two men advanced to the knockout stages, showcasing India's growing prowess in the sport. In women's events, Aparna triumphed over Tharisa Dea Florientina of Indonesia in the 52 kg category, securing a spot in the finals against Vietnam's Ngo Thi Bhuong Nga. Kareena Kaushik displayed skill and strength, defeating Brazil's Nathalia Briquesi Silva in the 60 kg semifinals to face China's Xiaowei Wu for the championship title. Meanwhile, in men's competition, Sagar Dahiya will compete against Carlos Baylon Jr from the Philippines in the 56 kg semifinals, and Vikrant Baliyan aims to advance from his quarterfinal bout against China's Gensheng Jin.

**BISHAL/NET/1542 HRS**

**GAURAV::SWATI EP-I 06.09.2025**

**BIHAR ASIA CUP HOCKEY**

The Asia Cup Hockey Championship being played in Rajgir, Bihar, has reached the final stage of the Super Four matches today. The first match of Super 4s stage is currently underway between Korea and Malaysia, where an intense contest is being witnessed. By the second quarter, Malaysia is leading Korea 2-1. Meanwhile, the Indian team will take on China in the second Super Four match. The India versus China match will be played this evening at 7:30.

The semi-final and final matches will be played tomorrow, and based on today's results, the teams for the semi-finals will be decided. The final match is scheduled for tomorrow evening at 7:30 at the Rajgir International Stadium. In the Super Four stage, India tops the points table with four points in its kitty Meanwhile, in the classification match for 5th to 8th places, Kazakhstan defeated Chinese Taipei 6-4 today. For Kazakhstan, which had faced heavy defeats in several of its pool matches, today's victory over Chinese Taipei came as a matter of solace.

**<><><>DHARMENDRA KUMAR RAI/PATNA/MAIL/1808**

**Ashwini Vaishnaw**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw said the Prime Minister has given significant relief and a valuable gift to middle-class families with next generation GST reforms. Briefing the media in New Delhi today, Mr. Vaishnaw said the GST reforms are expected to add around 20 lakh crore rupees to the nation's GDP, significantly boosting the country's economy. Mr. Vaishnaw further noted that before 2014, the common man was trapped in a web of complicated taxes, causing a burden on middle-class families. He added that the system has now been simplified and stabilized through GST reforms.

**PM**

Prime Minister Narendra Modi will visit the flood-affected states to review the situation, as several parts of northern India including Jammu and Kashmir, Punjab, and Himachal Pradesh, have been severely impacted by incessant rainfall, triggering landslides and flash floods.

**PM MODI – US PREZ**

Prime Minister Narendra Modi says he deeply appreciates and fully reciprocates President Trump's sentiments and positive assessment of India-US ties. Responding to the US President's recent statements, the Prime Minister said in a social media post that India and the US have a very positive and forward-looking Comprehensive and Global Strategic Partnership. Mr Trump in remarks to the media in Washington last night, said that India and the United States have a special relationship and there is nothing to worry about the ties between the two countries. Mr Trump said Mr Modi is a great Prime Minister and he will always be friends with Modi. In an earlier social media post Mr Trump had commented that , that

the US had lost India to China. Meanwhile, External Affairs Minister Dr S Jaishankar today said that Prime Minister Narendra Modi attaches enormous importance to India's partnership with the United States. Talking to media about PM Modi's response to US President Donald Trump, Dr Jaishankar said that Prime Minister Modi has always had a very good personal equation with President Trump. He added that India remains engaged with the United States. Dr Jaishankar's remarks came shortly after Prime Minister Modi responded to President Trump's affirmation of India-US ties, expressing that he deeply appreciates and fully reciprocates President Trump's sentiments and positive assessment of both countries.